ఫాసిజం, యుద్ధ ప్రమాదం, కమ్యూనిస్ట్ పార్టీల కర్తవ్యాలు

(Thesis adopted by the XIII Plenum of the E.C.C.I. on the Report of Comrade Kuusinen)

(కామ్రేడ్ కుసినెన్ నివేదికపై E.C.C.I. యొక్క XIII ప్లీనం ఆమోదించిన సిద్ధాంత వ్యాసం)*

డిసెంబర్ 1933

* l'Humanitéనుండి పునర్ముద్రణ

ముందుమాట

ఫాసిజం, యుద్ధ ప్రమాదం, కమ్యూనిస్ట్ పార్టీల కర్తవ్యాలపై 13వ ప్లీనం సిద్ధాంతాలను ఈ క్రింది పత్రం సూచిస్తుంది. ఫాసిజం నిర్వచనం కమ్యూనిస్ట్ ఉద్యమంలో, ముఖ్యంగా ఇటలీ, జర్మనీలకు సంబంధించి, ఈ విషయంపై సంవత్సరాల తరబడి ఉన్న గందరగోళాన్ని ముగించిన ఖచ్చితమైన దృక్పథాన్ని ఇది సూచిస్తుంది:

ఫాసిజం అనేది ద్రవ్య పెట్టుబడి లోని అత్యంత ప్రగతి నిరోధక, అత్యంత దురభిమాన, అత్యంత సామ్రాజ్యవాద శక్తుల బహిరంగ, ఉగ్రవాద నియంతృత్వం. సాధారణ జీవన విధానం నుండి బయటకు నెట్టబడిన రైతులని, చేతివృత్తుల వారిని, కార్యాలయ ఉద్యోగులని, పౌర సేవకులని, ముఖ్యంగా పెద్ద నగరాల్లోని వర్గీకరణ లేని శక్తులని, కార్మిక వర్గంలోకి కూడా చొచ్చుకుపోవడానికి ప్రయత్నిస్తున్న వారిని ఆకర్షించడం ద్వారా, గుత్తాధిపత్య మూల ధనానికి సామూహిక ఆధారాన్ని ఫాసిజం పెటీబూర్జువా వర్గాలలో పొందేందుకు ప్రయత్నిస్తుంది.

13వ ప్లీనంలో పాల్గొనే ప్రముఖుడు టోగ్లియాట్టి కార్యదర్శులు మార్సెల్ల మరియు మౌరిజియో ఫెరారా ప్రకారం, ఈ నిర్వచనాన్ని స్టాలిస్ రూపొందించాడు.1

1. మార్సెల్ల,మౌరిజియోఫెరారా, "టోగ్లియాట్టితో సంభాషణలు" (జీవిత చరిత్ర గమనికలు), మాస్కో, 1954, అధ్యాయం 20 (1934-35),పేజీలు 176-182.

https://revolutionarydemocracy.org/rdv25n1/Togliatti.htm

కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ ఏడవ కాంగ్రెస్‌లో డిమిట్రోవ్ చేసిన వ్యాఖ్యల ద్వారా గుత్తాధిపత్య రహిత పెట్టుబడిదారీ దేశాలకు, స్టాలిస్ నిర్వచనాన్ని మరింత బలోపేతం చేయవచ్చు:2

2. కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ యొక్క VII మహాసభ, (ప్రొసీడింగ్స్) కార్యకలాపాల సంక్షిప్త స్టెనోగ్రాఫిక్(ఆశు లిఖిత సంబంధిత) నివేదిక, FLPH, మాస్కో, 1939, పేజీ 135.

https://www.revolutionarydemocracy.org/archive/VIICongressCIAbrStenReport.pdf

" వివిధ దేశాలలో, చారిత్రక, సామాజిక, ఆర్థిక పరిస్థితుల ప్రకారం, నిర్దిష్టదేశ జాతీయ ప్రత్యేకతలు, అంతర్జాతీయ స్థితిని బట్టి, ఫాసిజం అభివృద్ధి, ఫాసిస్ట్ నియంతృత్వం కూడా వేర్వేరు రూపాలను తీసుకుంటాయి.

కొన్ని దేశాలలో, ముఖ్యంగా ఫాసిజానికి విస్తృతమైన ప్రజా ప్రాతిపదిక లేని, ఫాసిస్ట్ బూర్జువా శిబిరంలోనే వివిధ సమూహాల పోరాటం తీవ్రంగా ఉన్న దేశాలలో, ఫాసిజం వెంటనే పార్లమెంటును రద్దు చేయడానికి సాహసించదు, కానీ ఇతర బూర్జువా పార్టీలు, అలాగే సోషల్-డెమోక్రటిక్ పార్టీలు కొంతవరకు చట్టబద్ధతను నిలుపుకోవడానికి అనుమతిస్తుంది. విప్లవం ప్రారంభమవుతుందని పాలక బూర్జువా వర్గం భయపడే ఇతర దేశాలలో, ఫాసిజం తన అపరిమిత రాజకీయ గుత్తాధిపత్యాన్ని వెంటనే లేదా పోటీ పార్టీలు, సమూహాలపై తన భయానక పాలనను తీవ్రతరం చేయడం ద్వారా స్థాపించుకుంటుంది. ఫాసిజం, ముఖ్యంగా దాని స్థాన భద్రతకు ముప్పు తీవ్రమైనప్పుడు, దాని పునాదిని విస్తరించడానికి ప్రయత్నించకుండా, దాని వర్గ స్వభావాన్ని మార్చకుండా, బహిరంగ ఉగ్రవాద నియంతృత్వాన్ని పార్లమెంటరిజం అనే ముడి కపటత్వంతో కలపడానికి ప్రయత్నిస్తుంది.”

తన నివేదికపై జరిగిన చర్చకు విస్తృతమైన సమాధానం ఇచ్చే సందర్భంలో డిమిట్రోవ్ ఫాసిజం యొక్క ఈ అంశాలపై మరికొంత మాట్లాడాడు. కార్మికవర్గ ఐక్య సంఘటన, పీపుల్స్ ఫ్రంట్ ద్వారా ఫాసిజాన్ని ఎదుర్కోవడం అనే సమస్యపై డిమిట్రోవ్ రచనలు ఇప్పటికీ కీలకంగా ఉన్నాయి.

భారతదేశానికి సంబంధించినంతవరకు జోస్ డియాజ్ రచనలు కూడా ముఖ్యమైనవి. ఇవి స్పెయిన్‌లో జరిగిన జాతీయ విముక్తి పోరాటం నుండి ఉద్భవించాయి. ఐబీరియన్ ద్వీపకల్పం, తూర్పు ఐరోపా రెండూ మధ్యస్థ స్థాయి పెట్టుబడిదారీ అభివృద్ధి జరిగిన ప్రాంతాలు, యంత్ర తయారీ పరిశ్రమ లేదు, సామ్రాజ్యవాద జోక్యం, భూస్వామ్య విధానం,

మతం (ముఖ్యంగా రోమన్ కాథలిక్ చర్చి) మనుగడలు ఫాసిజంను, ఫాసిజాన్ని ప్రోత్సహించడం లోనూ బలమైన పాత్ర పోషించాయి. భారతదేశంతో సారూప్యత స్పష్టంగానే ఉంది.3

3. పీపుల్స్ ఫ్రంట్ శ్రేణులను సన్నిహితంగా సమీకరించండి, తిరుగుబాటు దారులను, జోక్యం చేసుకునే వారిని నాశనం చేయండి! జోస్ డియాజ్.

https://www.revolutionarydemocracy.org/archive/diaz1-1938.pdf.

డియాజ్ రచనలు ఇంగ్లీషులో చాలా తక్కువగా అందుబాటులో ఉన్నాయి. స్పానిష్‌లో మనకు ఇవి ఉన్నాయి: జోస్ డియాజ్, ట్రెస్‌అనోస్ డి లుచా,

పోర్ ఎల్ ఫ్రెంట్పాపులర్, పోర్ లా లిబర్టాడ్, పోర్ ఎల్ ఇండిపెండెన్సియా డి ఎస్పానా, సెకుండా ఎడిషన్, ఎడిసియన్స్, ఎస్పానాపాపులర్,మెక్సికో, 1942, 500 పేజీలు (Por elFrente Popular, Por la Libertad, Por ellndependencia de España, Secunda Edicion, Ediciones, España Popular,Mexico, 1942, 500 pp.)

విజయ్ సింగ్

ఫాసిజం, యుద్ధ ప్రమాదం, కమ్యూనిస్ట్ పార్టీల కర్తవ్యాలు

E.C.C.I. యొక్క చివరి (XII) ప్లీనం ద్వారా గుర్తించబడిన సాపేక్ష స్థిరీకరణ ముగిసిన తర్వాత, పెట్టుబడిదారీ విధాన సాధారణ సంక్షోభం తీవ్రమై, ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడిదారీ వ్యవస్థను ఇప్పటికే చాలా వరకు కుదిపేసింది.

అంతర్జాతీయ కార్మికవర్గానికి, పీడిత దేశాలకు పెట్టని కోటగా ఉన్న (యుఎస్ఎస్ఆర్) సోవియట్ యూనియన్ తన సోషలిస్ట్ నిర్మాణాన్ని అభివృద్ధి చేసుకుంటూ, తన శక్తిని మరింత ఉన్నత స్థాయికి పెంచుకుంటుండగా, పెట్టుబడిదారీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ముక్కలవుతోంది. పేదరికం, వినాశనం, ఆకలి ఉచ్చు బిగుసుకుంటోంది. బూర్జువా వర్గం ఫాసిస్ట్ హింసా పద్ధతుల ద్వారా, శ్రమించే వర్గాలను దోచుకోవడం ద్వారానూ, ఇతర దేశాలపై దోపిడీ యుద్ధాల ద్వారానూ తన ఆర్థిక దోపిడీ మార్గాలను తీవ్రంగా తీవ్రతరం చేస్తోంది. కానీ అదే సమయంలో, దోపిడీ చేసే వర్గాల భరించలేని కాడిని పడగొట్టడానికి, శ్రమించే ప్రజల విప్లవాత్మక ఆగ్రహం, వారి సంసిద్ధత మరింతగా పెరుగుతున్నాయి.

పెట్టుబడిదారీ దేశాలలోని అంతర్గత వర్గ వైరుధ్యాల అపారమైన ఒత్తిడి, అలాగే అంతర్జాతీయ వైరుధ్యాలు, విప్లవాత్మక సంక్షోభానికి సంబంధించిన వస్తుగత ముందస్తు అవసరాలు ఎంతగా పరిణతి చెందాయంటే, ప్రస్తుత సమయంలో ప్రపంచం విప్లవాలు, యుద్ధాల కొత్త (రౌండ్‌కు) దశకు దగ్గరగా ఉంది.

I. ఫాసిజం మరియు విప్లవాత్మక సంక్షోభం పరిపక్వత

1) అత్యంత ప్రతిఘటనాత్మక, అత్యంత దురహంకార, అత్యంత సామ్రాజ్యవాద ద్రవ్య మూలధన బహిరంగ, ఉగ్రవాద నియంతృత్వంలో ఫాసిజం. ఫాసిజం పెటీబూర్జువా వర్గాలలో గుత్తాధిపత్య మూలధనానికి సామూహిక ఆధారాన్ని పొందేందుకు ప్రయత్నిస్తున్నది, వారి సాధారణ జీవన విధానం నుండి బయట పడిన రైతులు, చేతివృత్తులవారు, కార్యాలయ ఉద్యోగులు మరియు పౌర సేవకులను, ముఖ్యంగా పెద్ద

నగరాల్లోని వర్గీకరణ లేని శక్తులను ఆకర్షించి, కార్మిక వర్గంలోకి కూడా చొచ్చుకు పోవడానికి ప్రయత్నిస్తున్నది.

జర్మనీ, అనేక ఇతర పెట్టుబడిదారీ దేశాలలో ఫాసిజం పెరుగుదల, అది అధికారంలోకి రావడం అంటే అర్థం:

ఎ) విప్లవాత్మక సంక్షోభం, పెట్టుబడిదారీ పాలనపై విస్తృత ప్రజల ఆగ్రహం పెరుగుతోంది;

బి) పెట్టుబడిదారులు ఇకపై పార్లమెంటరిజం, సాధారణంగా బూర్జువా ప్రజాస్వామ్యం తదితర పాత పద్ధతుల ద్వారా వారి నియంతృత్వాన్ని ఇకపై కొనసాగించలేరని;

సి) అంతేకాకుండా, పార్లమెంటరిజం, సాధారణంగా బూర్జువా ప్రజాస్వామ్య పద్ధతులు, పెట్టుబడిదారులకు వారి అంతర్గత రాజకీయాలలో అవరోధంగా మారుతున్నాయి.

డి) కార్మిక వర్గానికి వ్యతిరేకంగా పోరాటం, వారి విదేశీ రాజకీయాల్లో ప్రపంచ సామ్రాజ్యవాద పునఃవిభజన కోసం యుద్ధం;

ఇ) దీని దృష్ట్యా పెట్టుబడి, దేశంలో బహిరంగ ఉగ్రవాద నియంతృత్వానికి, విదేశీ రాజకీయాల్లో అనియంత్రిత దురహంకారానికి దారితీయవలసి వస్తుంది, ఇది సామ్రాజ్యవాద యుద్ధాలకు ప్రత్యక్ష సంసిద్ధతని సూచిస్తుంది.

బూర్జువా ప్రజాస్వామ్య గర్భంలో జన్మించిన ఫాసిజం పెట్టుబడిదారుల దృష్టిలో పెట్టుబడిదారీ విధానాన్ని పతనం నుండి రక్షించే సాధనం. కార్మికులను మోసగించి, నిరాయుధులను చేసే ఉద్దేశ్యంతోనే బూర్జువా ప్రజాస్వామ్యాన్ని ఫాసిజీకరించడాన్ని సోషల్ డెమొక్రసీ నిరాకరిస్తుంది, ప్రజాస్వామ్య దేశాలకూ, ఫాసిస్ట్ నియంతృత్వ దేశాలకూ మధ్య సూత్రప్రాయంగా ఉన్న వ్యత్యాసాన్ని ఎత్తిచూపుతుంది. మరోవైపు, ఫాసిస్ట్ నియంతృత్వం అన్ని దేశాలలోనూ, బూర్జువా నియంతృత్వం యొక్క అనివార్య దశ కాదు. దానిని నివారించే అవకాశం పోరాడే కార్మికవర్గ శక్తులపై ఆధారపడి ఉంటుంది, వారు అన్నిటికంటే ఎక్కువగా సోషల్ డెమొక్రసీ అవినీతి ప్రభావంతో స్తంభించిపోయారు.

2) సోషల్-డెమోక్రసీతో సహా అన్ని బూర్జువా పార్టీల సాధారణ పంథా బూర్జువా నియంతృత్వాన్ని ఆకర్షించడం వైపు ఉన్నప్పటికీ, ఈ పంథాను గ్రహించడం తప్పనిసరిగా

వారి మధ్య ఫాసిజేషన్ రూపాలు, పద్ధతుల గురించి విభేదాలకు దారితీస్తుంది. కొన్ని బూర్జువా సమూహాలు, ముఖ్యంగా (సామాజిక) సోషల్-ఫాసిస్టులు, ఆచరణలో కార్మికవర్గానికి వ్యతిరేకంగా పోలీసుల హింసా చర్యలను ఏమాత్రం పట్టించుకోరు, బూర్జువా నియంతృత్వాన్ని ఆకర్షించేటప్పుడు పార్లమెంటరీ రూపాలను కొనసాగించాలని కోరుతున్నారు. అయితే, ఫాసిస్టులు ఈ పాత, శిథిలమైన బూర్జువా ప్రజాస్వామ్య రూపాలను పూర్తిగా లేదా పాక్షికంగా రద్దు చేయాలని, బహిరంగ ఫాసిస్ట్ నియంతృత్వాన్ని స్థాపించడం ద్వారానూ, పోలీసు హింసనూ, ఫాసిస్ట్ ముఠాల ఉగ్రవాదాన్నీ రెండింటినీ విస్తృతంగా ఉపయోగించడం ద్వారానూ ఫాసిజేషన్ కొనసాగించా లని పట్టుబడుతున్నారు. అధికారంలోకి వచ్చిన తరువాత, ఫాసిజం ఇతర బూర్జువా పార్టీలను (ఉదాహరణకు, పోలాండ్‌లో మాదిరిగా) పక్కన పెట్టి, విభజించి, విచ్ఛిన్నం చేస్తుంది లేదా వాటిని (జర్మనీ,ఇటలీలలో మాదిరిగా) రద్దు చేస్తుంది. రాజకీయ గుత్తాధిపత్యం కోసం ఫాసిజం చేస్తున్న ఈ ప్రయత్నం, ఆకర్షితులవుతున్న బూర్జువా వర్గ స్థితిలోని అంతర్గత వైరుధ్యాల నుండి ఉత్పన్నమయ్యే పాలక వర్గాల శ్రేణులలో విభేదాలను, సంఘర్షణలను తీవ్రతరం చేస్తుంది.

3) జర్మనీలో ఫాసిస్ట్ నియంతృత్వం స్థాపించడం వల్ల ప్రపంచం మొత్తం ముందు జర్మన్ సోషల్-డెమోక్రసీ ముసుగు బయటపడింది. 1918లో కార్మికవర్గ విప్లవాన్ని రక్తపాతంతో అణిచివేయడం నుండి, నిరంతరాయంగా జరిగిన ద్రోహం, సమ్మె విచ్ఛేదనం ద్వారా, అన్ని సంకీర్ణ ప్రభుత్వాల ద్వారా, విప్లవాత్మక కార్మికులపై క్రూరమైన పోలీసు ఊచకోతలద్వారా, "తక్కువ చెడు"గా పరిగణించి హిండెన్‌బర్గ్‌కు ఓటు వేయడం ద్వారా, ఫాసిస్ట్ ముఠాలతో బహిరంగంగా సహకరించడానికి చేసిన బానిసత్వ ప్రయత్నాల వరకు రెండవ ఇంటర్నేషనల్ సంస్థలో ప్రముఖ పార్టీ అయిన జర్మన్ సోషల్-డెమోక్రసీ రికార్డు అలాంటిది.

జర్మన్ సోషల్-డెమోక్రసీ అడుగుజాడలను అనుసరించే రెండవ ఇంటర్నేషనల్ పార్టీలన్నింటికీ జర్మన్ సోషల్-డెమోక్రసీ ఒకప్పుడూ, ఇప్పటికీ పతాకధారిగా ఉంది. బహిరంగ ఫాసిస్ట్ నియంతృత్వం ఉన్న దేశాలలో కూడా సోషల్-డెమోక్రసీ బూర్జువా వర్గానికి ప్రధాన సామాజిక మద్దతుదారు పాత్రను పోషిస్తూనే ఉంది. శ్రామికవర్గ విప్లవాత్మక ఐక్యతకు

వ్యతిరేకంగా,(USSR) సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా పోరాడుతూ, కార్మికవర్గాన్ని విభజించడం ద్వారా పెట్టుబడిదారీ విధానం ఉనికిని పొడిగించడానికి ఇది బూర్జువా వర్గానికి సహాయపడుతున్నది, అయితే, చాలా దేశాలలో, ఇది ఇప్పటికే విచ్ఛిన్నమయ్యే క్రమంలో ఉంది. సోషల్-డెమోక్రటిక్ కార్మికుల (రాడికలైజేషన్) విప్లవీకరణ సోషల్-ఫాసిస్టుల ప్రముఖ వర్గాల మధ్య తగాదాలను తీవ్రతరం చేస్తుంది. బహిరంగ నవ-ఫాసిస్ట్ సమూహాలు తలెత్తుతున్నాయి; "వామపక్ష" శకలాలు విడిపోయి కొత్త రెండున్నర ఇంటర్నేషనల్ కలపడానికి ప్రయత్నిస్తాయి. విప్లవ వ్యతిరేక బూర్జువా వర్గానికి అనుచరుడైన ట్రాట్స్కీ, నాలుగో ఇంటర్నేషనల్ ఏర్పాటు చేయడానికి తన నీచమైన ప్రయత్నాల ద్వారా, సోవియట్ వ్యతిరేక అపవాదులను వ్యాప్తి చేయడం ద్వారా సోషల్-డెమోక్రటిక్ కార్మికులు కమ్యూనిజం వైపు రాకుండా నిరోధించడానికి విఫలయత్నం చేస్తున్నాడు. సామ్రాజ్యవాద దేశాల మధ్య వైరుధ్యాల కారణంగా, సోషల్-డెమొక్రసీ అంతర్జాతీయ సంస్థ విచ్ఛిన్నమవుతోంది. రెండవ ఇంటర్నేషనల్ సంస్థలోని సంక్షోభం ఒక వాస్తవం.

4) సంక్షోభాన్ని అధిగమించడానికి ద్రవ్య సామ్రాజ్యవాదం యొక్క ఆర్థిక విధానం (కార్మికుల, రైతుల దోపిడీ, పెట్టుబడిదారులుకూ, భూస్వాములకు సబ్సిడీలు) పెట్టుబడిదారీ విధానస్థిరీకరణను పునరుద్ధరించలేకపోయింది; దీనికి విరుద్ధంగా, ఇది పెట్టుబడిదారీ ఆర్థిక వ్యవస్థ యంత్రాంగాన్ని మరింత విచ్ఛిన్నం చేయడానికి (డబ్బు వ్యవస్థ అస్తవ్యస్తత, బడ్జెట్, రాజ్యం దివాలా తీయడంతో, వ్యవసాయ సంక్షోభం మరింత తీవ్రమవడం) పెట్టుబడిదారీ విధాన ప్రాథమిక వైరుధ్యాలను తీవ్రంగా తీవ్రతరం చేయడానికి సహాయపడుతుంది.

ఈ పరిస్థితిలో, అన్ని పెట్టుబడిదారీ దేశాలు తమ యుద్ధ పరిశ్రమలను అపూర్వమైన పరిమాణానికి అభివృద్ధి చేస్తున్నాయి, పరిశ్రమ ప్రధాన బ్రాండ్‌లన్నింటినీ, అలాగే వ్యవసాయాన్ని యుద్ధ అవసరాలకు అనుగుణంగా మార్చుకుంటున్నాయి. ఈ విధంగా నిర్మూలన మరియు విధ్వంసం కోసం సృష్టించబడిన "డిమాండ్", బహిరంగ ద్రవ్యోల్బణానికి [అమెరికా (USA), గ్రేట్ బ్రిటన్, జపాన్), సూపర్-డంపింగ్ (జపాన్),అదృశ్య ద్రవ్యోల్బణం (జర్మనీ)తో కలిపి, గత సంవత్సరంలో అనేక దేశాలలో (ముఖ్యంగా ఇనుము, ఉక్కు, ఫెర్రస్ ఏతరలోహాలు, రసాయన, వస్త్ర పరిశ్రమలు) పరిశ్రమలోని కొన్ని శాఖలలో ఉత్పత్తి

పెరుగుదలకు కారణమైంది. కానీ ఉత్పాదకత లేని ప్రయోజనాల కోసం ఉత్పత్తిని పెంచడం లేదా ద్రవ్యోల్బణం ఆధారంగా ఉత్పత్తిలో ఊహాజనిత హెచ్చుతగ్గులు, అనేక ఇతర రంగాలలో (యంత్ర నిర్మాణం, భవన నిర్మాణం, వినియోగ వస్తువుల ఉత్పత్తి) స్తబ్దత లేదా ఉత్పత్తి తగ్గుదలతో కూడి ఉంటాయి, సమీప భవిష్యత్తులో రాజ్య ఆర్థిక వ్యవస్థలో ఇంకా ఎక్కువ గందరగోళానికి, పెట్టుబడిదారీ విధాన సాధారణ సంక్షోభం మరింత తీవ్రతరం కావడానికి దారితీయకుండా ఉండదు.

విదేశీ, వలస మార్కెట్ల కోసం జరుగుతున్న తీవ్ర పోరాటం ఇప్పటికే వాస్తవ అంతర్జాతీయ, ఆర్థిక యుద్ధం రూపాన్ని సంతరించుకున్నది.

5) కాబట్టి ప్రస్తుత ప్రపంచ పరిస్థితిని పెట్టుబడిదారీ విధానం తన స్థానాన్ని సుస్థిరం చేసుకోవడంలో విజయం సాధించిందని, దానిలో అది ఇప్పటికే తన సాధారణ సంక్షోభాన్ని అధిగమించే మార్గంలో ఉందని సోషల్ డెమొక్రసీ అంచనా వేయడం పూర్తిగా తప్పు. విప్లవాత్మక సంక్షోభం నుండి పాక్షిక స్థిరీకరణకు పరివర్తన సమయంలో జరిగిన పెట్టుబడిదారీ రాజ్యాల ఫాసిజేషన్ యొక్క మొదటి (తరంగం)అలకు భిన్నంగా, పెట్టుబడిదారీ ప్రపంచం ఇప్పుడు పెట్టుబడిదారీ స్థిరీకరణ ముగింపు నుండి విప్లవాత్మక సంక్షోభానికి వెళుతోంది, ఇది ఫాసిజం అభివృద్ధిని, శ్రమజీవుల ప్రపంచ విప్లవ ఉద్యమ ఇతర దృక్కోణాలను నిర్ణయిస్తుంది. విప్లవోద్యమాన్ని అణచివేయడానికి బూర్జువా వర్గం ఉపయోగించే అత్యంత క్రూరమైన భీభత్సం కూడా, పెట్టుబడిదారీ విధానం శిథిలమైన పరిస్థితులలో, శ్రమజీవుల పురోగామి వర్గాలను ఎక్కువ కాలం భయపెట్టలేదు, తిరగబడకుండా నిరోధించలేదు; ఈ భీభత్సం సోషల్-డెమొక్రాట్లను అనుసరించే మెజారిటీ కార్మికులలో కూడా వారిని కమ్యూనిస్ట్ ఆందోళన, ప్రచారానికి మరింత గురి చేస్తుంది. దృఢమైన బూర్జువా వర్గం, దృఢమైన ప్రభుత్వాన్ని సృష్టించడానికి దాని కుంచించుకుపోతున్న నియంతృత్వాన్ని ఫాసిస్ట్ ప్రాతిపదికన పునర్వ్యవస్థీకరించినప్పుడు, ఇది ప్రస్తుత పరిస్థితులలో, దాని వర్గ తీవ్రవాదాన్ని మాత్రమే కాకుండా, దాని శక్తిని దెబ్బతీసే శక్తులను కూడా బలోపేతం చేయడానికి, విస్తృత ప్రజల దృష్టిలో బూర్జువా చట్ట అధికారాన్ని నాశనం చేయడానికి, బూర్జువా వర్గంలో అంతర్గత ఘర్షణ పెరగడానికి, దాని ప్రధాన సామాజిక మద్దతు –సోషల్ డెమోక్రసీ పతనాన్ని వేగవంతం

చేయడానికి దారితీస్తుంది. చివరగా, బూర్జువా వర్గం దురాక్రమణ పూరిత యుద్ధ విధానం ద్వారా తన విదేశీ స్థానాన్ని బలోపేతం చేయడానికి ప్రయత్నించినప్పుడు, అది అంతర్జాతీయ విరోధులను, వారి నుండి పెట్టుబడిదారీ విధానానికి ఉత్పన్నమయ్యే ప్రమాదాన్ని చురుకుగా తీవ్రతరం చేస్తుంది

6) కాబట్టి, పెట్టుబడిదారీ ప్రపంచంలో వేగంగా పరిణతి చెందుతున్న విప్లవాత్మక సంక్షోభం లక్ష్య ధోరణులను ఇప్పుడు చూడకపోవడం మితవాద అవకాశవాద తప్పిదమవుతుంది. కానీ ఈ ఆర్థిక, రాజకీయ ధోరణుల ఉనికి, కార్యాచరణ, విప్లవాత్మక అభివృద్ధి స్వయంగా లేదా ప్రతిఘటన శక్తుల నుండి ప్రతిఘటన లేకుండా అడ్డంకులు లేకుండా ముందుకు సాగుతుందని సూచించదు. బూర్జువా వర్గ ఫాసిస్ట్ ఆగ్రహం విప్లవాత్మక అభివృద్ధిని ఏకకాలంలో అడ్డుకుంటుంది, వేగవంతం చేస్తుంది. దివాలా తీసిన పెట్టుబడిదారీ విధాన పాలనను కార్మికవర్గం ఎంత త్వరగా పడగొడుతుందనే సమస్య, మెజారిటీ కార్మికవర్గ పోరాట సంసిద్ధత ద్వారానూ, ప్రజల పైన సోషల్-డెమొక్రసీ ప్రభావాన్ని అణగ దొక్కడంలో కమ్యూనిస్ట్ పార్టీల విజయవంతమైన పని ద్వారానూ నిర్ణయించబడుతుంది.

ప్రస్తుత పరిస్థితిలో, వ్యతిరేక వర్గ శక్తులు పూర్తిగా ఒత్తిడికి గురైనప్పుడు, ఒంటరి పెట్టుబడిదారీ దేశాలలో విప్లవాత్మక ప్రజా ఉద్యమ పెరుగుదల గతంలో కంటే తక్కువ స్థిరంగా లేదా తక్కువ స్థాయి స్వభావాన్ని కలిగి ఉంటుంది. చైనాలో యుద్ధం, జోక్యం, విప్లవం మూడూ ఉన్నాయి, జపాన్‌లో గొప్ప వర్గ సంఘర్షణల సందర్భంగా విప్లవ శక్తుల పెరుగుదల, సైనిక, ఫాసిస్ట్ శక్తుల సమీకరణ రెండూ ఉన్నాయి. స్పెయిన్‌లో విప్లవానికీ ప్రతిఘాతవిప్లవానికీ మధ్య ఘర్షణ ఉంది. అమెరికాలో సంక్షోభాన్ని అధిగమించడానికి బూర్జువా కార్యక్రమానికి వ్యతిరేకంగా కార్మికుల సామూహిక సమ్మెలు, రైతులలో ఆగ్రహం ఉన్నాయి. జర్మనీలో, కార్మికవర్గం పట్ల విప్లవాత్మక ద్వేషం ప్రస్తుత సమయంలో తక్కువ బహిరంగ రూపాల్లో పెరుగుతోంది. ప్రజలలో అపారమైన విప్లవాత్మక శక్తి పేరుకుపోతోంది, నూతన విప్లవాత్మక తిరుగుబాటు ఇప్పటికే ప్రారంభమైంది. జర్మనీలో ఉద్రిక్త పరిస్థితి తీవ్ర స్థాయికి చేరుతోంది, పొరుగు దేశాలలో, అనగా చెకోస్లోవేకియా, ఆస్ట్రియా, బాల్టిక్ దేశాలు, అలాగే స్కాండినేవియన్ దేశాలు, హాలండ్, బెల్జియం,స్విట్జర్లాండ్‌లలో వర్గ సంబంధాలు తీవ్ర స్థాయికి చేరుతున్నాయి. పోలాండ్‌లో, కార్మికుల సామూహిక సమ్మెలు పోలిష్ గ్రామీణ

జిల్లాల్లో పెద్ద విప్లవాత్మక చర్యలతో కూడి ఉంటాయి. బల్గేరియాలో, తీవ్రవాదం ఉన్నప్పటికీ, కార్మికవర్గంలో ఎక్కువ మంది కమ్యూనిస్ట్ పార్టీని దృఢంగా అనుసరిస్తున్నారు. రుమేనియాలో బారికేడ్ల పోరాటంతో రైల్వే కార్మికుల పెద్ద సమ్మె జరుగుతోంది.

అదే సమయంలో, ప్రపంచ శ్రామికవర్గానికి పెట్టని కోటగా ఉన్న ప్రధాన కోట, శక్తివంతమైన సోవియట్ భూమి, గత ఆర్థిక ఇబ్బందులను అధిగమించి, తన సోషలిస్ట్ ఘన విజయాల ద్వారా శ్రమించే ప్రజల శ్రేయస్సును నూతన, ఉన్నత స్థాయికి పెంచుతున్న విజయవంతమైన కార్మికవర్గ భూమి, వారి విప్లవాత్మక పోరాటంలో అన్ని దేశాల శ్రమజీవులకు ప్రేరణగా పనిచేస్తున్నది.

* *

పెట్టుబడిదారీ విధాన ప్రధాన మూలస్తంభాలు దాని లోతైన, చెక్కుచెదరని వైరుధ్యాల కారణంగా ఇప్పటికే నాశనం అవుతున్నాయి. ప్రపంచ ఆర్థిక సంక్షోభం పెట్టుబడిదారీ విధాన సాధారణ సంక్షోభంతో అత్యంత సన్నిహితంగా ముడిపడి ఉంది. పెట్టుబడిదారీ ప్రపంచంలోని అన్ని ప్రధాన వైరుధ్యాలను ఎంతగా తీవ్రతరం చేస్తున్నదంటే, ఏ క్షణంలోనైనా ఒక మలుపు సంభవించవచ్చు, ఈ మలుపు ఆర్థిక సంక్షోభం విప్లవాత్మక సంక్షోభంగా రూపాంతరం చెందడాన్ని సూచిస్తుంది పెట్టుబడిదారీ ప్రపంచంలోని ఈ సంక్షోభాన్ని శ్రామికవర్గ విప్లవ విజయంగా మార్చడం.

II. కొత్త ప్రపంచ యుద్ధానికి సామ్రాజ్యవాద సన్నాహాలు

తమ సొంత దేశాలలోని శ్రమజీవులను తీవ్రంగా దోపిడీ చేయడం ద్వారా మాత్రమే సంక్షోభం నుండి బయటపడే మార్గాన్ని కనుగొనగల అవకాశం గురించి బూర్జువా వర్గంలో పెరుగుతున్న అనిశ్చితత్వం సామ్రాజ్యవాదులు తమ ప్రధాన వాటాను పణంగా యుద్ధంపై పెట్టేలా చేసింది. అంతర్జాతీయ పరిస్థితి కొత్త ప్రపంచ యుద్ధానికి దారితీయడానికి కావలసిన అన్ని లక్షణాలను కలిగి ఉంది.

1) పసిఫిక్ ప్రాంతంలో కొత్త ప్రపంచ యుద్ధ జ్వాలలు ఎగసిపడుతున్నాయి. బూర్జువా-భూస్వామ్య రాచరికం ఎదుర్కొంటున్న తీవ్ర అంతర్గత సంక్షోభం కారణంగా ప్రేరేపించబడిన జపాన్ మిలిటరిస్టులు, చైనాపై దోపిడీ యుద్ధాన్ని కొనసాగిస్తున్నారు, కోమింటాంగ్ సహాయంతో ఉత్తర చైనాను లొంగదీసు కుంటున్నారు, మంగోలియన్ పీపుల్స్ రిపబ్లిక్‌పై దాడికి సిద్ధమవుతున్నారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదం చైనా, టిబెట్, సిచువాన్ ఆగ్నేయ ప్రావిన్సులపై తన కబంధ హస్తాన్ని చాపుతుండగా, ఫ్రెంచ్ సామ్రాజ్యవాదం యునాన్ వైపు తన కబంధ హస్తాన్ని చాపుతోంది. జపాన్ ఫాసిస్ట్ సైనిక బృందం చైనాలో సామ్రాజ్యవాద వ్యతిరేక, వ్యవసాయ విప్లవానికి వ్యతిరేకంగా పోరాడుతోంది. చైనాలోని ఏకైక ప్రజా ప్రభుత్వానికి వ్యతిరేకంగా, చైనా సోవియట్‌లకు వ్యతిరేకంగా ఆరవ దాడిలో/ముట్టడిలో కుమింటాంగ్ వెనుక అమెరికన్, జపాన్, బ్రిటిష్ సామ్రాజ్యవాదం ఉన్నాయి. చైనాలో సోవియట్ విప్లవ విజయాలు, మంచూరియాలో గొరిల్లా పోరాటం, జపాన్‌లో విప్లవ శక్తుల, వలస ప్రజల విముక్తి ఉద్యమం పెరుగుదల, సామ్రాజ్యవాదుల వెనుక ఒక కొత్త (ఫ్రంట్‌ను) యుద్ధారంగాన్ని సృష్టిస్తాయి. చైనాలో సోవియట్ విప్లవం ప్రపంచ విప్లవంలో ఒక పెద్ద భాగంగా మారింది.

2) తూర్పు, పశ్చిమాల నుండి (యుఎస్ఎస్ఆర్) సోవియట్ యూనియన్ పైన ప్రతీఘాత-విప్లవ యుద్ధాన్ని ప్రారంభించాలని జపాన్ సైనికవాదులు జర్మన్ ఫాసిస్టులకు, బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు పిలుపునిస్తున్నారు. (యుఎస్ఎస్ఆర్) సోవియట్ యూనియన్ పైన నిరంతర రెచ్చగొట్టే విధానాన్ని అనుసరిస్తూ, సోవియట్ భూభాగాన్ని స్వాధీనం చేసుకోవాలని ఆలోచిస్తూ, జపాన్ ఫాసిస్ట్ సైనికవాదులు సోవియట్ భూమిపై ప్రతీఘాత-విప్లవ యుద్ధంలో ఒక స్థావరంగా వ్యవహరిస్తున్నారు. అదే సమయంలో(యుఎస్ఎస్ఆర్) సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా పోరాడటానికి, బ్రిటిష్, ఇటాలియన్,పోలిష్ సామ్రాజ్యవాదంతో (జర్మన్-పోలిష్ చర్చలు) కుట్ర పన్నుతున్న జర్మన్ ఫాసిజం అంతర్జాతీయ బూర్జువా వర్గాన్ని తన జాతీయ-సోషలిస్ట్ కిరాయి సైనికులను కొనుగోలు చేయమని ఆహ్వానిస్తోంది. ప్రస్తుత సమయంలో బ్రిటిష్ సామ్రాజ్యవాదులు సోవియట్ వ్యతిరేక యుద్ధానికి ప్రధాన నిర్వాహకులుగా ఫ్రెంచ్ వారి స్థానాన్ని ఆక్రమించారు.

శ్రమజీవులందరి ప్రయోజనాల కోసం సోవియట్ యూనియన్ అనుసరించిన స్థిరమైన, దృఢమైన శాంతి విధానంలో గణనీయమైన విజయాలు సాధించింది (అనేక నిరాక్రమణ

ఒప్పందాలు, అనేక కొత్త గుర్తింపులు, దురాక్రమణదారుని నిర్వచనం, గ్రేట్ బ్రిటన్ బలవంతంగా ఆంక్షలు విధించడం). శాంతికి, దోపిడీదారులైన సామ్రాజ్యవాదుల దాడులకు వ్యతిరేకంగా బలహీన రాజ్యాల స్వాతంత్ర్యానికి ఏకైక రక్షణ కవచం సోవియట్ దేశం. దాని కార్మికవర్గ విధానం ద్వారా, అది మొత్తం ప్రపంచంలోని శ్రమజీవుల, పీడిత దేశాల విశ్వాసాన్ని మరింతగా గెలుచుకుంటోంది. భారీగా దాని బలం పెరుగుదల ద్వారా కొత్త యుద్ధం ప్రారంభాన్ని నివారిస్తూ, అత్యంత ప్రతీఘాత విప్లవ దాడులను, సామ్రాజ్యవాద ఉగ్ర సమూహాల వైపు నుండి కొత్త ద్వేష తరంగాన్ని (USSR) సోవియట్ యూనియన్ తనపైకి తెచ్చుకుంటోంది.

3) ఐరోపాలో యుద్ధానికి ప్రధాన ప్రేరేపకుడిగా ఉన్న జర్మనీ ఫాసిస్ట్ ప్రభుత్వం, డాన్జిగ్, ఆస్ట్రియా, సార్, బాల్టిక్ దేశాలలోనూ, స్కాండినేవియాలోనూ ఇబ్బందులను రేకెత్తిస్తోంది, వెర్సైల్లెస్‌కు వ్యతిరేకంగా పోరాడాలనే నెపంతో, జర్మన్ సామ్రాజ్యవాద ప్రయోజనం కోసం యూరప్‌ను కొత్తగా, రక్తసిక్తంగా విభజించే లక్ష్యంతో ఒక కూటమిని ఏర్పాటు చేయడానికి ప్రయత్నిస్తోంది. ఫ్రాన్స్ లేదా ఇటలీ లేదా గ్రేట్ బ్రిటన్ నేతృత్వంలోని సామ్రాజ్యవాద కూటమిలు, సామ్రాజ్యవాద వైరుధ్యాల కీలక అంశాల చుట్టూ తీవ్రంగా పునర్వ్యవస్థీకరించబడుతున్నాయి, వారి వెనుక కుట్రలు చేస్తున్నాయి. యూరప్ ఏ క్షణంలోనైనా పేలిపోయే మందు పాతరగా మారింది.

యూరప్‌లోని యుద్ధ హెచ్చరికలను, దూర ప్రాచ్యంలోని సంఘటనలను ఉపయోగించుకుని, బ్రిటిష్, అమెరికన్ సామ్రాజ్యవాదం అట్లాంటిక్ లోనూ, పసిఫిక్‌లోనూ ప్రపంచ ఆధిపత్యం కోసం నిర్ణయాత్మక సామ్రాజ్యవాద పోరాటానికి తమ సన్నాహాలను పెంచుతున్నాయి.

4) ఈ పరిస్థితిలో సోషల్ డెమొక్రసీ తన సొంత బూర్జువా వర్గ సామ్రాజ్యవాద ప్రయోజనాలకు మద్దతు ఇవ్వడంలో ఏమాత్రం వెనుకాడదు, (USSR) సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా అంతర్జాతీయ పెట్టుబడికి సేవ చేయడంతో ఈ మద్దతును మిళితం చేస్తుంది.

..... corrections done

జపనీస్ సోషల్-డెమోక్రసీ, ట్రేడ్ యూనియస్ నాయకులు, జనరల్ అరకిని అనుసరిస్తూ, ఆసియాలో జపనీస్ సామ్రాజ్యవాద నాగరికత లక్ష్యాన్ని ప్రకటిస్తున్నారు, "సోషలిజం ప్రయోజనాల" కోసం అనే సాకుతో, చైనాలో వారి బూర్జువా వర్గ దోపిడీ విజయాలను సమర్థిస్తున్నారు. ఇంగ్లాండ్‌లో నేషనల్ లేబరైట్‌లు, కన్జర్వేటివ్‌లతో కలిసి, బ్రిటిష్ సామ్రాజ్యవాద దోపిడీ విధానాన్ని అనుసరిస్తున్నారు; ప్రభుత్వం పట్ల తన నకిలీ వ్యతిరేకత ద్వారా కార్మికులను మోసగించే లేబర్ పార్టీ, వాస్తవానికి అదే సామ్రాజ్యవాద విధానాన్ని కొనసాగించడానికి మంత్రి పదవుల కోసం ప్రయత్నిస్తోంది. ఫ్రెంచ్ సోషలిస్టులు (అలాగే చెకోస్లోవేకియా, పోలాండ్ మొదలైన దేశాల సోషల్-డెమోక్రాట్లు), "ప్రజాస్వామ్య రక్షణ", "జర్మన్ ఫాసిజానికి వ్యతిరేకంగా రక్షణ" అనే నినాదాల క్రింద "దేశ పవిత్ర ఐక్యతను" నిర్వహిస్తున్నారు, జర్మనీపై యుద్ధ సన్నాహాలలో చురుకుగా పాల్గొంటారు. సైనిక దుస్సాహసానికి సిద్ధమవుతున్న జర్మన్ ఫాసిజం యొక్క జాతీయ ఫ్రంట్ కోసం జర్మన్ సోషల్-డెమోక్రసీ రీచ్‌స్టాగ్‌లో బహిరంగంగా ఓటు వేసింది.

అదే సమయంలో, సెకండ్, ఆమ్స్టర్డామ్ ఇంటర్నేషనల్స్ యుద్ధం ముందురోజు పరిస్థితులకు అనుగుణంగా తమ విధానాన్ని మార్చుకుంటున్నారు, వారి స్వంత బూర్జువా వర్గాల ప్రయోజనాలను కాపాడుకోవడానికి, ప్రధాన దాడి (USSR) సోవియట్ యూనియన్ పైన జరిగేలా చూసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు; యుద్ధానికి సమాధానమిచ్చేందుకు సార్వత్రిక సమ్మె, బహిష్కరణ ద్వారా సంసిద్ధతను వ్యక్తం చేయడం ద్వారా వారు దీనిని కపటంగా కప్పిపుచ్చుతారు, కానీ లీగ్ ఆఫ్ నేషన్స్ ద్వారా దురాక్రమణదారుగా ప్రకటించబడే ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాత్రమే తాము అలా చేస్తామని వారు ముందుగానేప్రకటించారు. ఫాసిస్ట్ జర్మనీ నుండి వస్తువుల బహిష్కరణకు నాయకత్వం వహిస్తున్నట్లు వారు నటిస్తారు, కానీ ఈ బహిష్కరణను నిజంగా అమలు చేసే కార్మికులను హింసిస్తారు. శాంతివాదం, యుద్ధం, ఫాసిజంపై పోరాటం అనే నినాదాలతో, వారు (USSR) సోవియట్ యూనియన్‌కు వ్యతిరేకంగా ప్రతీఘాత-విప్లవాత్మక యుద్ధానికి అనుకూలంగా పెట్టుబడిదారీ దేశాలలో ప్రజాభిప్రాయాన్ని రూపొందించడంలో మార్గదర్శకులుగా వ్యవహరిస్తారు.

* * *

పెట్టుబడిదారీ విధానం యొక్క వినాశనాన్ని, నేరపూరిత సామ్రాజ్యవాద యుద్ధం ద్వారా, విజయవంతమైన సోషలిజం భూమిపై ప్రతీఘాత-విప్లవాత్మక ప్రచారం ద్వారా వాయిదా వేయాలని బూర్జువా వర్గం కోరుకుంటుంది. యుద్ధం ప్రారంభం కావడానికి ముందే విస్తృత ప్రజలను యుద్ధానికి వ్యతిరేకంగా సమీకరించడం, తద్వారా పెట్టుబడిదారీ విధాన వినాశనాన్ని వేగవంతం చేయడం, అంతర్జాతీయ కమ్యూనిజం యొక్క గొప్ప చారిత్రక కర్తవ్యం. విప్లవ విజయం కోసం యుద్ధం ప్రారంభమయ్యే ముందు చేసే బోల్షివిక్ పోరాటం మాత్రమే యుద్ధంతో సంబంధం ఉన్న విప్లవం యొక్క విజయాన్ని నిర్ధారించగలదు.

III కమ్యూనిస్ట్ పార్టీల కర్తవ్యాలు

ప్రపంచ విప్లవాత్మక సంక్షోభం పరిణతి చెందుతున్న పరిస్థితులలో, బూర్జువా వర్గం తన నియంతృత్వాన్ని బలోపేతం చేయడానికి ప్రజలలో పెరుగుతున్న ఉద్రిక్తతను, అసంతృప్తిని, ఆగ్రహాన్ని, ఫాసిజీఎకరణకు, యుద్ధ మార్గంలోకి మళ్లించడానికి ప్రయత్నిస్తున్నప్పుడు, దోపిడీ వర్గాల నియంతృత్వాన్ని కూలదోసే పోరాటం వైపు ఈ ప్రజా ఉద్యమాన్ని నడిపించడం కమ్యూనిస్టుల ప్రధాన కర్తవ్యం.

A. ఫాసిస్ట్ భావజాలానికి వ్యతిరేకంగా పోరాటం

కమ్యూనిస్ట్ తప్పక చేయవలసినవి:

ఎ) నిర్దిష్టంగా దురభిమానాన్ని ప్రతి దేశంలోని ప్రజలకు రోజువారీగా బహిర్గతం చేయడం, శ్రామికవర్గ అంతర్జాతీయవాదం ద్వారా దానిని వ్యతిరేకించడం;

బి) సామ్రాజ్యవాద దేశాలు, వలసరాజ్యాల స్వాతంత్ర్యం కోసం, అన్ని జాతీయ అణచివేతల నుండి పరాధీన దేశాల విముక్తి కోసం దృఢంగా ముందుకు వస్తాయి; జాతీయ వైరుధ్యాల కీలక అంశాలలో కమ్యూనిస్టులు సామ్రాజ్యవాద ఆక్రమణ, హింసకు వ్యతిరేకంగా, స్వయం నిర్ణయాధికార హక్కు కోసం (ఎగువ సిలేసియా, సార్, ఉత్తర బోహేమియా, మొదలైనవి) పోరాడాలి, ఈ ప్రాంతాలన్నింటిలోనూ, ఆస్ట్రియా, డాన్జిగ్‌లలో కూడా, వారి

జాతీయ బూర్జువా వర్గ దురహంకారానికి వ్యతిరేకంగా, ఉరితీసే జర్మన్ ఫాసిజం యొక్క "మూడవ సామ్రాజ్యం"లో విలీనం కావడానికి వ్యతిరేకంగా పోరాడాలి;

సి) (యుఎస్ఎస్ఆర్) సోవియట్ యూనియన్లో జరిగిన జాతుల సమస్య పరిష్కారాన్ని, అక్టోబర్ విప్లవం ద్వారా విముక్తి పొందిన ప్రజలు సాధించిన అపారమైన ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక విజయాలను విస్తృతంగా ప్రచారం చేయాలి.

A.బూర్జువా ప్రభుత్వాల ఫాసిజీకరణకు వ్యతిరేకంగా, యుద్ధానికి వ్యతిరేకంగా పోరాటం

"ప్రజాస్వామ్య" దేశాల ఫాసిజీకరణకు వ్యతిరేకంగా పోరాటంలో, కమ్యూనిస్ట్ పార్టీలు ముందుగా ఫాసిస్ట్ నియంతృత్వం, సామ్రాజ్యవాద యుద్ధం అనివార్యత అనే విధివాద, ఓటమివాద పంథాను పక్కన పెట్టాలి, అలాగే ఫాసిజీకరణవేగాన్ని, సామ్రాజ్యవాద యుద్ధాల ముప్పును అవకాశవాదంగా తక్కువగా అంచనా వేయడం, కమ్యూనిస్ట్ పార్టీలను నిష్క్రియాత్మకంగా మారుస్తాయి.

ఫాసిస్ట్ నియంతృత్వం శ్రమజీవులకు తీసుకువస్తున్న ఆర్థిక, రాజకీయ బానిసత్వాన్ని జాగ్రత్తగా వివరించడంలో, ఫాసిస్టులు సోషలిస్టులు కాదని, వారు కొత్త క్రమాన్ని తీసుకురావడం లేదని, వారు (మూలధనం) పెట్టుబడికి బానిసలు, దుండగులు అని ప్రజలకు చూపించడంలో, కమ్యూనిస్టులు అనగా ట్రేడ్ యూనియన్లు, కార్మిక పత్రికలు, కార్మికుల క్లబ్‌లు, సమ్మె స్వేచ్ఛ, కార్మికుల సమావేశాల రక్షణ, నిరసనలు, ప్రదర్శనలు, సమ్మెలు నిర్వహించడం, ఉగ్రవాద ముఠాలను ప్రతిఘటించడానికి ఆత్మరక్షణ పోరాట దళాలను ఏర్పాటు చేయడం కోసం ప్రజలను సకాలంలోతప్పక ఉత్తేజపరచాలి.

ఫాసిస్ట్ నియంతృత్వానికి వ్యతిరేకంగా పోరాటంలో, కమ్యూనిస్టులు తప్పక చేయాల్సినవి:

a)కార్మికుల రోజువారీ ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలను కాపాడుకోవడాన్ని ప్రారంభ బిందువుగా తీసుకొని, కార్మికులను, రైతాంగాన్ని, పట్టణ కార్మికులను మోసం చేసిన ఫాసిస్ట్ నియంతృత్వానికి వ్యతిరేకంగా ప్రజలను ఉత్తేజపరచడం; ఫాసిజం యొక్కవాక్చాతుర్యాన్ని,

రెచ్చగొట్టే అన్ని చర్యలను (రీచ్‌స్టాగ్ దహనం, రీచ్‌స్టాగ్ ఎన్నికల నకిలీ మొదలైనవి) బహిర్గతం చేయడం, సమ్మెలను ప్రేరేపించడం, శ్రామికవర్గాన్ని సామూహిక రాజకీయ సమ్మెలకు నడిపించడం చేయాలి;

b) అన్ని ఫాసిస్ట్ ప్రజా సంస్థలలోకి చొచ్చుకుపోయి, నిర్బంధ కార్మిక శిబిరాలలో విప్లవాత్మక పనిని కొనసాగించాలి; ఫాసిస్ట్ ట్రేడ్ యూనియన్ నుండి విడిపోయే విప్లవాత్మక కార్మికులకు వ్యతిరేకంగా పోరాడుతూనే, కార్మికులను ఫాసిస్ట్ ట్రేడ్ యూనియన్లలో చేరమని పిలవకుండా, కమ్యూనిస్టులు అన్ని ప్రజా ఉద్యమాలను అలాగే ఫాసిస్ట్ ట్రేడ్ యూనియన్లలో ప్రజలు చూపిన అసంతృప్తి వ్యక్తీకరణలను అన్నిటినీ ఉపయోగించుకుని స్వతంత్ర కార్మికవర్గ ట్రేడ్ యూనియన్లను ఏర్పాటు చేసి సంఘటితం చేయాలి, అదే సమయంలో ఫాసిస్ట్ సంస్థలలో తమ విప్లవాత్మక పనిని కొనసాగించాలి;

c)భూస్వాములు,(కులక్కుల) ధనిక రైతుల ప్రయోజనాల కోసం ఫాసిజం అనుసరించే విధానాన్ని రైతాంగ దృష్టిలోకి తెచ్చి బహిర్గతం చేయడం, దీనిని వారి స్వంత దైనందిన వ్యవసాయ జీవితం నుండి నిర్దిష్ట ఉదాహరణలను చూపడం ద్వారా వివరించడం గ్రామీణ జిల్లాల్లోని సామూహిక ఫాసిస్ట్ సంస్థలలో చేరి; శ్రమించే రైతులను విడదీయడాన్ని అడ్డుకోవడం; గ్రామీణ జిల్లాల్లో మొత్తం పనికి ప్రధాన శక్తిగా పనిచేసే స్వతంత్ర ట్రేడ్ యూనియన్లలో వ్యవసాయ శ్రామికవర్గాన్ని సమీకరించడం.

యుద్ధానికి వ్యతిరేకంగా పోరాడేటప్పుడే, సామ్రాజ్యవాద యుద్ధాన్ని అంతర్యుద్ధంగా మార్చడానికి కమ్యూనిస్టులు సిద్ధం కావాలి, ప్రతి దేశంలోని సామ్రాజ్యవాద యుద్ధ యంత్రం యొక్క కీలకమైన భాగాలపై తమ దళాలను కేంద్రీకరించాలి.

ఆందోళనను పెంచడంతో పాటు, కమ్యూనిస్ట్ పార్టీలు తమ శక్తి మేరకు సామూహిక చర్యల ఆచరణాత్మక నిర్వహణను (ఆయుధాల, దళాల రవాణాను నిరోధించడం, యుద్ధం చేస్తున్న దేశాల ఆదేశాల అమలును నిరోధించడం, సైనిక విన్యాసాలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు నిర్వహించడం మొదలైనవి) నిర్ధారించుకోవాలి, సైన్యంలోనూ, నావికా దళంలోనూ రాజకీయ, విద్యా కర్తవ్యాలను తీవ్రతరం చేయాలి.

కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ అన్ని విభాగాలకు, ప్రపంచంలోని అన్ని కార్మికులకు, శ్రమజీవులకు, స్వయం త్యాగాలతో సామ్రాజ్యవాదుల ప్రతీఘాత-విప్లవ కుట్రకు వ్యతిరేకంగా

(USSR) సోవియట్ యూనియన్‌ను రక్షించాలని, చైనా విప్లవాన్ని, దాని సోవియట్ (శక్తిని/బలాన్ని) అధికారాన్ని సామ్రాజ్యవాద జోక్యం నుండి రక్షించాలని, E.C.C.I. యొక్క XIII ప్లీనం పిలుపునిస్తోంది.

C. సోషల్ డెమొక్రసీకి వ్యతిరేకంగా, దిగువ నుండి ఐక్య సంఘటన కోసం

సోషల్ డెమొక్రసీకి వ్యతిరేకంగా కమ్యూనిస్టులు చేస్తున్న ఈ పోరాటంలో, సోషల్ డెమొక్రసీ, రెండవ అంతర్జాతీయం కొత్తగా దివాలా తీయడం చారిత్రాత్మకంగా అనివార్యమని కార్మికులకు నిరూపించాలి. సోషల్ డెమొక్రసీకి కపట, నమ్మకద్రోహ కుతర్కాలను ప్రజలకు జాగ్రత్తగా బహిర్గతం చేస్తూనే, ఖండిస్తూనే, కమ్యూనిస్టులు కమ్యూనిస్ట్ పార్టీల నాయకత్వంలో చురుకైన విప్లవాత్మక పోరాటం కోసం సోషల్ డెమొక్రసీ కార్మికుల మనస్సులను గెలిచి తమవైపుకు తెచ్చుకోవాలి.

ఐక్య సంఘటన కోసం E.C.C.I. ప్రెసిడియం జారీ చేసిన విజ్ఞప్తిని, బ్రిటిష్ ఇండిపెండెంట్ లేబర్ పార్టీతో జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలలో E.C.C.I. రాజకీయ సెక్రటేరియట్ వైఖరిని E.C.C.I. XIII ప్లీనం పూర్తిగా ఆమోదిస్తోంది. రెండవ ఇంటర్నేషనల్ సంస్థ ఆదేశాలకు అనుగుణంగా, సామ్రాజ్యవాద యుద్ధం, అక్టోబర్ విప్లవం సమయంలో తన ద్రోహం ద్వారా కార్మికవర్గాన్ని అన్ని దేశాలలో విభజించిన సోషల్-డెమోక్రసీ, కమ్యూనిస్ట్ పార్టీలు ఐక్య కార్మికవర్గ (చర్య)కార్యాచరణ కోసం చేసిన ప్రతిపాదనను తిరస్కరించింది, ఆమ్‌స్టర్‌డామ్, పారిస్‌లలో సృష్టించబడిన ఐక్య ఫాసిస్ట్ వ్యతిరేక, యుద్ధ వ్యతిరేక ఉద్యమాలను దెబ్బతీసింది, ఫాసిజాన్ని, యుద్ధాన్ని ఎదుర్కొంటున్న సమయంలో శ్రామికవర్గ శ్రేణులలో చీలికను మరింతగా పెంచడానికి కృషి చేసింది.

ద్రోహులైన సోషల్-డెమోక్రసీ నాయకుల ఇష్టానికి వ్యతిరేకంగా, వారి ఇష్టానికి విరుద్ధంగా, సోషల్-డెమోక్రసీ కార్మికులతో ఐక్య మిలిటెంట్ ఫ్రంట్ సాకారం కోసం నిరంతరం పోరాడాలని E.C.C.I. XIII ప్లీనం కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్‌లోని అన్ని వర్గాలకు పిలుపునిస్తోంది.

ఫాసిస్ట్ తిరుగుబాటుకు ముందు, ఆ సమయంలో కామ్రేడ్ థాల్మాస్ నేతృత్వంలోని జర్మనీ కమ్యూనిస్ట్ పార్టీ కేంద్ర కమిటీ అనుసరించిన రాజకీయ పంథాని, జర్మనీ పరిస్థితిపై 1933 ఏప్రిల్ 1న జరిగిన E.C.C.I. ప్రెసిడియం తీర్మానాన్ని ప్లీనం పూర్తిగా ఆమోదిస్తోంది. ఫాసిస్ట్ నియంతృత్వానికి వ్యతిరేకంగా జర్మనీ కమ్యూనిస్ట్ పార్టీ చేసిన వీరోచిత బోల్షివిక్ పోరాటాన్ని ప్లీనం గుర్తుచేసుకుంది.

D. ప్రజలలో పనిచేయడానికి నిర్వర్తించవలసిన కర్తవ్యాలు కమ్యూనిస్ట్ పార్టీలను బలోపేతం చేయడం.

ఈ ప్రాథమిక కర్తవ్యాలను నెరవేర్చాలంటే ప్రజలలో కమ్యూనిస్ట్ పార్టీలు చేయవలసిన మొత్తం పనిని, ముఖ్యంగా కర్మాగారాలు, ట్రేడ్ యూనియన్లలో చేయవలసిన పనిని నిజంగా పునర్వ్యవస్థీకరించడం అవసరం, ఇప్పటికీ ఇవి వారి బలహీనమైన రంగాన్ని సూచిస్తాయి. శ్రమజీవులు తీవ్ర ఉద్రిక్తతలో/ ఆందోళనలో ఉన్న పరిస్థితిలో, కమ్యూనిస్టులు, ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటూ, ప్రస్తుత ఉద్యమ స్థాయి నుండి ఉద్భవించే విధంగా నినాదాలు, డిమాండ్లను రూపొందించాలి; అదే సమయంలో వారు కార్మికులకు విప్లవాత్మక మార్గాన్ని చూపించాలి.

దీని అర్థం:

a) ఆందోళన, పత్రికల కంటెంట్, భాష ఇక నుండి కార్మికవర్గం, శ్రమజీవుల విస్తృత శ్రేణిని లక్ష్యంగా చేసుకోవాలి, ఆందోళన, సామూహిక చర్యలలో (ప్రదర్శనలు, సమ్మెలు, ఇతర చర్యలు) కమ్యూనిస్ట్ పార్టీల వైఖరిని చూపించాలి;

b) సాధ్యమైనంత తక్కువ సమయంలోనే కర్మాగారాల్లో నిర్ణయాత్మక పనికి అవకాశం కల్పించడం కోసం పార్టీ సంస్థాగత శక్తులను నిర్ణయాత్మక సంస్థలలో కేంద్రీకరించడం, రోజువారీ వర్గ పోరాటాలకు ఫ్యాక్టరీ కేంద్రకాలు (న్యూక్లిఐ)ఇచ్చే నాయకత్వ రాజకీయ స్థాయిని పెంచడం;

c) ట్రేడ్ యూనియస్ పని పట్ల అవకాశవాద, ఓటమివాద నిర్లక్ష్యం, ముఖ్యంగా, సంస్కరణవాద సంఘాలు, సామూహిక ఫాసిస్ట్, క్రైస్తవ ట్రేడ్ యూనియన్ల లోపల పనిచేయడంపై, E.C.C.I యొక్క XII ప్లీనం ఇచ్చిన ఆదేశాలకు అనుగుణంగా పనిచేయడం;

d) నిరుద్యోగులలో సామూహిక పనిని నిజంగా అభివృద్ధి చేయడం, సామాజిక బీమా కోసం, అన్ని రకాల మునిసిపల్ ఉపశమనం కోసం అవిశ్రాంత పోరాటం కొనసాగించడం;

e) గ్రామీణ జిల్లాల్లో విప్లవాత్మక పనిని తీవ్రతరం చేయడం, "ఐక్య గ్రామీణ ప్రాంతం" అనే భూస్వాకుల-ధనిక రైతుల నినాదాన్ని, కార్మికవర్గ నినాదాలు, సోవియట్ విప్లవ వ్యవసాయ కార్యక్రమం ద్వారా వ్యతిరేకించడం; రైతుల పాక్షిక డిమాండ్లన్నింటికీ పోరాటాన్ని అభివృద్ధి చేయడం, అదే సమయంలో కార్మికవర్గ, గ్రామీణ పేదల ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్న ధనిక రైతుల డిమాండ్లను వ్యతిరేకించడం; వ్యవసాయ కార్మికులు, పేద రైతులు, గ్రామాలలోని పాక్షిక శ్రామిక వర్గాలలో (వ్యవసాయ కార్మికుల కార్మిక సంఘాలు; రైతు సంఘాలు) పట్టు సాధించడం; చిన్న, మధ్యతరగతి రైతుల వంటి సాధారణ ప్రజల మనస్సులను గెలుచుకోవడం;

f) మహిళలలో సామూహిక పనిని పెంచడం, అదే సమయంలో, అనేక సందర్భాల్లో సైన్యం కోసం సమీకరించబడిన కామ్రేడ్ల స్థానాన్ని యుద్ధ సమయంలో భర్తీ చేయగల చురుకైన పార్టీ మహిళా బృందాన్ని ప్రోత్సహించడం మరియు శిక్షణ ఇవ్వడం;

g) (Y.C.L) యువ కమ్యూనిస్టు లీగ్లోని సంకుచితత్వాన్ని అంతం చేయడం, దానిని నిజంగా శ్రామిక యువత వైపు మళ్లించడం, బలవంతపు ప్రభుత్వ ఫాసిజీకరణ, సైనికీకరణ వ్యవస్థకు వ్యతిరేకంగా పోరాడటం, సామూహిక బూర్జువా, సంస్కరణవాద యువజన సంఘాలలో (సాంస్కృతిక, క్రీడలు మొదలైనవి) పనిని అభివృద్ధి చేయడంలో, కర్మాగారాల్లో (Y.C.L) యువ కమ్యూనిస్టు లీగ్ కేంద్రకాల (న్యూక్లిఐ) ఏర్పాటులో కమ్యూనిస్ట్ పార్టీలు (Y.C.L) యువ కమ్యూనిస్టు లీగ్‌కు సాధ్యమైన ప్రతి సహాయం అందించాలి.

* * *

అన్ని కమ్యూనిస్ట్ పార్టీల ముందు అతి ముఖ్యమైన కర్తవ్యాలుగా నిర్ణయాల అమలుపై, ముఖ్యంగా సమష్టి కార్యాచరణ క్రమం తప్పకుండా, నిరంతరం నియంత్రణను నిర్వహించడం, వారి శ్రేణులను సంస్థాగతంగా బలోపేతం చేయడం, రహస్య జీవితంలోకి వెళ్లడానికి సిద్ధం కావడం, ప్రతి పార్టీ సంస్థలోనూ, పార్టీలోని ప్రతి సభ్యుడి క్రమశిక్షణను

కఠినతరం చేయడం మరియు ఫిట్‌నెస్‌తో పోరాడటం వంటివాటిని E.C.C.I. XIII ప్లీనం ఉంచుతోంది.

ఈ మొత్తం పరిస్థితి కమ్యూనిస్ట్ పార్టీలు రహస్య కార్యకలాపాలకు సకాలంలో సన్నద్ధం కావాలని, రెచ్చగొట్టేవారిని ఎదుర్కోవడాన్ని తీవ్రంగా పరిగణించాలని, ప్రజలతో ఉత్తమ సంబంధాలను ఏర్పరచుకోవడంలో కఠినమైన గోప్యత పద్ధతులను మిళితం చేయాలని, క్రమపద్ధతిలో పనిచేయడాన్ని నివారించాలని, రహస్య సంస్థల నిర్మాణం చేయాలని కోరుతోంది.

పార్టీ సంస్థల ప్రయత్నాలన్నిటిలో, రహస్య కర్మాగార కేంద్రాలను ఏర్పాటు చేయడంపైనా, అన్ని ప్రజా సంస్థలలో కమ్యూనిస్ట్ పనిని తీవ్రతరం చేయడంపై కేంద్రీకరించడం ద్వారా మాత్రమే, ప్రజలతో సంబంధాలు, గరిష్ట గోప్యత, సామర్థ్యాన్ని నిర్ధారించవచ్చు.

ఈ పనులను నిర్వర్తించడంలో, కమ్యూనిస్టులు సమష్టి పనిని అభివృద్ధి చేయడానికి, చట్టపరమైన, చట్టవిరుద్ధమైన పనిని అనుసంధానించడానికి చట్టపరమైన అన్ని అవకాశాలను ఉపయోగించుకోవాలి.

ఇది చేయకపోతే సోవియట్ అధికారం కోసం, శ్రామిక ప్రజలను విజయవంతమైన పోరాటాలకు, కమ్యూనిస్ట్ పార్టీలు నడిపించలేవు కావున, కొమింటర్న్ అన్ని విభాగాలను అన్ని రకాల అవకాశవాదాన్ని, అన్నింటికంటే ముఖ్యంగా, మితవాద అవకాశవాదాన్ని (రెమ్మెల్, న్యూమాస్, జర్మస్ విప్లవ అవకాశాల అంచనాలో ఇతర దేశాలలోని ఓటమివాదులు) నిర్దాక్షిణ్యంగా నిర్మూలించాలని E.C.C.I. యొక్క XIII ప్లీనం పిలుపునిస్తోంది.

E. సంక్షోభం నుండి బయటపడే విప్లవాత్మకమైన మార్గం కోసం - సోవియట్ ప్రభుత్వం కోసం

1). పెట్టుబడిదారీ సంక్షోభం నుండి బయటపడే విప్లవాత్మకమైన మార్గాన్ని కమ్యూనిస్ట్ పార్టీలు పూర్తి దృఢ సంకల్పంతో ప్రజల ముందు ఉంచాలి.

క్షీణిస్తున్న పెట్టుబడిదారీ విధానాన్ని కాపాడటానికి ఫాసిస్టులు, సోషల్-ఫాసిస్టులు చేసే మోసపూరిత (వంటకాలకు) ప్రయత్నాలకు వ్యతిరేకంగా, పెట్టుబడిదారీ విధానం లోని రుగ్మతలు అవి నయం చేయలేవని కమ్యూనిస్టులు ప్రజలకు నిరూపించాలి. అందువల్ల, కమ్యూనిస్టులు, అన్ని విధాలుగా శ్రమజీవుల డిమాండ్లను సమర్థిస్తూనే, ఆకలితో, దోపిడీతో బాధపడుతున్న ప్రజలకు అవిశ్రాంతంగా మొత్తం సత్యాన్ని, అంటే, శ్రమజీవులు తమ శక్తులను ఏకం చేసి బూర్జువా పాలనను అణచివేయడంలో విజయం సాధించే వరకు పెట్టుబడిదారీ విధానం చేసే నిరంతర దాడి దెబ్బల కింద వారి ప్రస్తుత విపత్కర పరిస్థితులు మరింత దిగజారిపోతాయనే సత్యాన్నివెల్లడించాలి.

పెట్టుబడిదారీ సంక్షోభం నుండి బయటపడటానికి, అక్టోబర్ విప్లవం చూపించిన, శ్రామికవర్గం దోపిడీ వర్గాలను కూలదోయడం, బ్యాంకులు, కర్మాగారాలు, గనులు, రవాణా, ఇళ్ళు, పెట్టుబడిదారుల వస్తువుల నిల్వలు, భూస్వాముల భూములు, చర్చి, సింహాసనాలను జప్తు చేయడం తప్ప వేరే మార్గం లేదు.

2) సజీవ సోవియట్ దేశ ఉదాహరణను మరింతగా ప్రాచుర్యంలోకి తీసుకురావడం, పెట్టుబడిదారీ దేశాలన్నిటి లోని శ్రమజీవులకు, దోపిడీకి గురైన ప్రజలకు సోషలిస్ట్ ప్రణాళిక ఆధారంగా సోషలిస్ట్ ఆర్థిక వ్యవస్థ ఎలా అడ్డంకులు లేకుండా ఉత్పాదక శక్తులను అభివృద్ధి చేయగలదో; సోవియట్ కార్మికులు, శ్రమజీవులు అందరు ఈ అభివృద్ధిని, దాని వేగవంత మైన వేగంపై ఎలా ఆసక్తితో ఉన్నారో; అదే సమయంలో శ్రామికవర్గ అధికారం, సంస్థ, సమాజంలో ఆధిపత్య ఉత్పాదక సంస్థ అయిన సోవియట్ శ్రామికవర్గ రాజ్యం నిరంతరం సమష్టి సంపదను, తద్వారా శ్రమజీవులందరి సంక్షేమాన్ని ఎలా పెంచుతుంది, అయితే ప్రతి బూర్జువా రాజ్యం, ఒక సామాజిక ఆర్థిక పరాన్నజీవి కావడంతో, ప్రజల ఆర్థిక శక్తులను ఎలా మ్రింగి వేస్తుందో, నిర్వీర్యం చేస్తుందో వివరించడం అవసరం.

సోవియట్ కార్మికులు, సమష్టి రైతులు వర్గ పోరాటం, సోషలిస్ట్ నిర్మాణంయొక్క అన్ని రంగాలలో సాధించిన గొప్ప విజయాల అనుభవం ఆధారంగా, వివిధ దేశాల ప్రత్యేక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటూ, సోవియట్ అధికారం వారి స్వంత దేశంలో వారికి ఏమి ఇస్తుందో చూపించాల్సిన ఒక కార్యక్రమాన్ని ప్రతి దేశంలోని శ్రమజీవుల ముందు ఆవిష్కరించడం అవసరం. అదే సమయంలో, ముఖ్యంగా నిరుద్యోగాన్ని రద్దు చేయడం,

సోవియట్ అధికారంలో రేపటికోసం అనిశ్చిత స్థితిని తొలగించడం; పని దినాన్ని తగ్గించడంతో పాటు పని చేసే పరిస్థితులలో, సామాజిక భీమా పరిస్థితులలో స్థిరమైన మెరుగుదల; గ్రామీణ ప్రాంత శ్రమజీవులను భూస్వామ్య అవశేషాల నుండి, అన్ని బంధనాల నుండి విముక్తి చేయడం; భూమిలేని రైతులకు, తక్కువ భూమి ఉన్నవారికి భూమిని అందించడం; పేద రైతులకు మద్దతు ఇవ్వడం, రైతు సహకార సంఘాలు, సమష్టి వ్యవసాయ క్షేత్రాలకు అందించిన సహాయం; శ్రామిక వర్గ యువతకు, శ్రమజీవులందరికి సాంస్కృతిక అభివృద్ధి యొక్క అన్ని ద్వారాలను తెరవడం, మొదలైన వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టడం అవసరం.

కార్మికుల, పాక్షిక శ్రామికవర్గాల సమష్టి సంస్థపై ఆధారపడిన సోవియట్ అధికారం, గతంలో పెట్టుబడిదారీ విధానం ద్వారా అణచివేయబడిన శ్రమజీవులందరికీ ప్రజాస్వామ్యాన్ని విస్తృతంగా, నిజంగా ఆస్వాదించే అవకాశాన్ని అందిస్తుంది.

సోవియట్ అధికారం అనేది కార్మికవర్గ నియంతృత్వ రాజ్య రూపం.

సోవియట్ అధికారం అనేది కార్మికవర్గ, రైతాంగ విప్లవాత్మక ప్రజాస్వామ్య నియంతృత్వం యొక్క రాజ్య రూపం, ఇది బూర్జువా-ప్రజాస్వామ్య విప్లవాన్ని సోషలిస్ట్ విప్లవంగా (చైనా, మొదలైనవి) అభివృద్ధి చెందడాన్ని నిర్ధారిస్తోంది.

ఇది శ్రమజీవులకు ప్రజాస్వామ్యం, కానీ దోపిడీదారులకు వ్యతిరేకంగా కఠినమైన నియంతృత్వం.

3) కమ్యూనిస్ట్ పార్టీల సమష్టి కార్యక్రమంలో అధికారం సమస్యను పూర్తి పట్టుదలతో లేవనెత్తడం అవసరం. కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ ప్రధాన నినాదం: సోవియట్ అధికారం.

(యుఎస్ఎస్ఆర్) సోవియట్ యూనియస్ బోల్షివిజానికి ఉదాహరణ. ఈ ఉదాహరణ మాత్రమే అన్ని సామ్రాజ్యవాద, వలస దేశాలలోని దోపిడీకి గురైన, అణచివేయబడిన వారిని రక్షించే మార్గాన్ని, బాటపడవేసే మార్గాన్ని చూపుతుంది.

బోల్షివిజం,కార్మికవర్గ అంతర్జాతీయవాదానికి ఉదాహరణ. విప్లవ కార్మికవర్గ అంతర్జాతీయ సంబంధాలను బలోపేతం చేయడం ద్వారా మాత్రమే సోషలిస్ట్ విప్లవం విజయం సాధ్యమవుతుంది. బోల్షివిజం మార్గం అన్ని జాతీయతల, జాతుల కార్మికవర్గ శక్తులను ఏకం

చేసే మార్గం, ఇది అణచివేతదారులకు, దోపిడీదారులకు వ్యతిరేకంగా సోవియట్ కార్మికవర్గంతో చేతులు కలిపి చేసే, వారి ఉమ్మడి పోరాట మార్గం.

E.C.C.I. ప్లీనం, కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్‌లోని విభాగాలు, అన్ని సంఘటనల ప్రతి మలుపులోనూ జాగ్రత్తగా ఉండాలని, అధికారం కోసం రాబోయే నిర్ణయాత్మక పోరాటాలకు కార్మికవర్గ విప్లవాత్మక తయారీ కోసం ఒక్క క్షణం కూడా వృధా చేయకుండా ప్రతి ప్రయత్నం చేయాలని నిర్దేశిస్తోంది.

-సమాప్తం-

(Thesis adopted by the XIII Plenum of the E.C.C.I. on the Report of Comrade Kuusinen)*

December 1933

*** Reprint from l'Humanité**

Preface

The following document represents the Theses of the 13th Plenum On Fascism, The Danger of War and the Tasks of the Communist Parties. The definition provided there of fascism represented the definitive view which ended years of confusion on the matter in the communist movement, particularly relating to Italy and Germany:

Fascism is the open, terrorist dictatorship of the most reactionary, most chauvinist and most imperialist elements of finance capital. Fascism tries to secure a mass basis for monopolist capital among the petty bourgeoisie, appealing to the peasantry, artisans, office employees and civil servants, who have been thrown out of their normal course of life, and particularly to the declassed elements in the big cities, also trying to penetrate into the working class.

According to the secretaries of Togliatti, a leading participant of the 13th Plenum, Marcella and Maurizio Ferrara, this definition was formulated by Stalin.1

1. Marcella and Maurizio Ferrara, "Conversations with Togliatti" (Biographical notes), Moscow, 1954, Chapter 20 (1934-35), pp. 176-182.

https://revolutionarydemocracy.org/rdv25n1/Togliatti.htm

Stalin's definition may be augmented for non-monopoly capitalist countries by the remarks of Dimitrov at the Seventh Congress of the Communist International:2

2. VII Congress of the Communist International, Abridged Stenographic Report of the Proceedings, FLPH, Moscow,1939,p.135.

https://www.revolutionarydemocracy.org/archive/VIICongressCIAbrStenReport.pdf

"The development of fascism, and the fascist dictatorship itself, assume different forms in different countries, according to historical, social and economic conditions and to the national peculiarities and the international position of the given country.

In certain countries, principally those in which fascism has no extensive mass basis and in which the struggle of the various groups within the camp of the fascist bourgeoisie itself is rather acute, fascism does not immediately venture to abolish parliament, but allows the other bourgeois parties, as well as the Social-Democratic Parties, to retain a certain degree of legality. In other countries, where the ruling bourgeoisie fears an early outbreak of revolution, fascism establishes its unrestricted political monopoly, either immediately or by intensifying its reign of terror against and persecution of all competing parties and groups. This does not prevent fascism, when its position becomes particularly acute, from trying to extend its basis and, without altering its class nature, trying to combine open terrorist dictatorship with a crude sham of parliamentarism."

Dimitrov spoke further on these aspects of fascism during the extensive reply to the discussion on his report. The writings of Dimitrov are still central on the question of combatting fascism through the united proletarian front and the People's Front.

As far as India is concerned the writings of Jose Diaz are also important. These emerged from the course of the national liberation war in Spain. Both the Iberian peninsula and Eastern Europe were areas where there was a medium level of capitalist development, machine making industry was absent and the intervention of imperialism and the survivals of feudalism and religion (particularly the Roman Catholic church) played a strong role in promoting fascism and fascisation. The parallel with India is apparent.3

3. Rally Closer the Ranks of the People's Front. Destroy the Rebels and Interventionists! Jose Diaz.

https://www.revolutionarydemocracy.org/archive/diaz1-1938.pdf.

